www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
22 సెప్టెంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు , మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.

సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com



## 'సర్కార్ మొండి వైఖరి విడనాడాలి'

అంగన్‌వాడీల విషయంలో బీఆర్ఎస్ సర్కార్ మొండి వైఖరి విడనాడాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజ్యలక్ష్మి, సీఐటీయూ నాయకులు బ్రహ్మయ్య, కిషన్ డిమాండ్ చేశారు.

3



## సూపర్ స్టార్ రజినీకి అభివృద్ధి అర్థమైంది..

- కాంగ్రెస్, బీజేపీ గజినీలకు అర్థమైత లేదు
- పేదలు ఆత్మగౌరవంతో బ్రతికేందుకు 'డబుల్' ఇండ్లు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు


3



## పేదోడి బతుకు చిత్రాన్ని మార్చిన మహానేత సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మంత్రి హరీష్ రావుతో కలిసి రెండో విడత లబ్ధిదారులకు 'డబుల్' ఇళ్ళ పంపిణి

4



# 'డబుల్' ఇండ్లలో స్థానికులకు మొండిచేయి!

## మొత్తం ఓల్డ్ సిటీ వారికే పంచిన ప్రభుత్వం

- ఎంఐఎం మెప్పు కోసం బీఆర్ఎస్ చీఫ్ పాలిటిక్స్..
- ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని విపక్షాల ఫైర్
- స్థానికులకు 10 శాతం కూడా ఇస్తలేరని ఆందోళనలు
- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మూల్యం తప్పదని హెచ్చరిక
- ఎక్కడికక్కడ కార్పొరేటర్లు, స్థానిక లీడర్ల అరెస్టులు



**విశాల భారతి, సిటీ బ్యూరో:**

గ్రేటర్‌హైదరాబాద్ పరిధిలో డబుల్ ఇండ్ల పంపిణీ లో స్థానికులకు ప్రభుత్వం మొండి చేయి చూపింది. లోకల్‌వారికి నామ్ కే వాస్తేగా ఇండ్లు కేటాయించి.. మొత్తం నాన్‌లోకల్ ఓల్డ్‌సిటీ ముస్లింలకే ఇండ్లు పంచడంతో గురువారం గ్రేటర్ నియోజ కవర్గాల్లోని ఆయా ప్రాంతాల స్థానికులు ఆందోళనకు దిగారు. 90 శాతం ఇండ్లను స్థానికులకు కాకుండా స్థానికేతరులకు ఎలా పంచుతున్నారని ప్రశ్నించారు. స్థానికంగా ఉన్నవారు పేదవారు కాదా? వారి పరిస్థితి ఏమిటని నిలదీశారు. దీనిపై ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్‌పార్టీ నేతలు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోకుండా బీఆర్ఎస్‌ప్రభుత్వం చీఫ్ పాలిటిక్స్‌చేసిందని విమర్శించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో స్థానికులు ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులు లీడర్లతో కలిసి ఆందోళనకు దిగారు. ప్రతిపక్షాల కదలికలపై అప్రమత్తమైన ప్రభుత్వం ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయించింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ

..మిగతా |2| లో



# కదం తొక్కిన అంగన్ వాడీలు

- సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మకు శవయాత్ర.
- బెదిరింపులకు భయపడేది లేదు.
- నిర్బంధాలతో మా పోరాటం ఆపలేరంటున్న అంగన్ వాడీలు.

షాద్ నగర్,విశాలభారతి:అంగన్ వాడీలు తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఆందోళన ఉధృతం చేశారు.గురువారం షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ మండల తహసీల్దార్ కార్యాలయం నుండి షాద్ నగర్ చౌరస్తా వరకు సిఐటియు, ఏఐటియూసి ఆధ్వర్యంలో అంగన్ వాడీలు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మకు శవ యాత్రను నిర్వహించి చౌరస్తాలో దహనం చేశారు.ఈ సందర్భంగా అంగన్ వాడీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన

..మిగతా |3| లో





# మేడ్చల్ కృష్ణ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో ఇష్టారాజ్యంగా ఆహార పదార్థాల తయారీ

- జంతువులు సైతం తినలేని కుళ్లిపోయిన మాంసంతో వంటకాలు
- కానరాని కనీస నిబంధనలు, నాణ్యతా ప్రమాణాలు
- జాడలేని మున్సిపల్ కమిషనర్, శానిటరీ అధికారులు



2




# మేడ్చల్ కృష్ణ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో ఇష్టారాజ్యంగా ఆహార పదార్థాల తయారీ

- **జంతువులు సైతం తినలేని కుళ్లిపోయిన మాంసంతో వంటకాలు**
- **కానరాని కనీస నిబంధనలు, నాణ్యతా ప్రమాణాలు**
- **జాడలేని మున్సిపల్ కమిషనర్, శానిటరీ అధికారులు**



**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మండలం మున్సిపాలిటీ పరిధిలో విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న ఫ్యామిలీ రెస్టారెంట్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల యాజమాన్యులు డబ్బులు సంపాదన దెయ్యంగా కూలిన ఆహార పదార్థాలు చేసిన వంటకాలు ఫ్రిడ్జ్ లో నాలుగు రోజుల తరబడి పెట్టి వేడి చేసే వడ్డిస్తున్నవైనం వినియోగదారులకు పాడైన ఆహారాన్ని వేడి చేసే అందిస్తున్నవైనం ఫుడ్ సేఫ్టీ అధికారులు మున్సిపల్ అధికారుల తనిఖీ లేక మూడు నుంచి నాలుగు రోజుల ఆహారాన్ని వేడి చేసి మసాలాలు వేసి వినియోగదారులకు అందిస్తున్నవైనం ఏమి తెలియని వినియోగదారులు ఆహారాన్ని తిని అనారోగ్యం పాలవుతున్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అమ్మ చేతి వంట అనే హోటల్లో గత నాలుగు రోజుల క్రితం బిర్యానీలో బద్దింక వచ్చిన వార్త మరువక ముందే మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కృష్ణ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో సుచి శుభ్రత లేని ప్రాంతంలో కుళ్ళిన మాంసంతో చికెన్ తోలుతో చేస్తున్న ఫాస్ట్ ఫుడ్ బిర్యానీ బయటపడడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇవన్నీ ఏమీ పట్టనట్టు సంబంధిత అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రజల ఆరోగ్యలతో చెలగాటమాడుతున్న ఫ్యామిలీ రెస్టారెంట్లు, కృష్ణ ఫాస్ట్ ఫుడ్ సెంటర్, అమ్మ చేతి వంట హోటల్లు ఇలా చెప్పుకుంటూ పోతే చాలా హోటల్లు నిల్వ వుంచిన పాడైపోయిన వస్తువులను వినియోగదారుకు వడ్డిస్తున్న వైనం మూడు నాలుగు రోజుల నిల్వవుంచిన కలుషిత ఆహారాన్ని ఫ్రిడ్జ లో పెట్టి వినియోగదారు రాగానే వేడి చేసి వాడిస్తున వైనం కానరాని ఆహార భద్రత అధికారులు. రెస్టారెంట్ యాజమాన్యం ఆడిందే ఆట పాడిందే పాట అయ్యింది ఇంకా ఎంతమంది ఆరోగ్యలతో చెలగాటలాడుతారో తెలియని పరిస్థితి ఎప్పుడో చేసిన చికెన్ మటన్ బిర్యానీలో చికెన్ మటన్ లను మసాలాలను ఫ్రిడ్జ్ లో పెట్టి వేడి చేసి అందజేస్తున్నారు ఆ చికెన్ కి మటన్ కు ఫంగస్ వచ్చి కనపడుతున్న అదంతా ఏమీ లేదని యాజమాన్యం బుక్కాయిస్తున్నారు. సంబంధించిన అధికారులకు ఫిర్యాదు చేస్తామంటే మాకు వారు తెలుసు వీరు తెలుసు మీరు ఎవరికైనా ఫిర్యాదు చేసుకోండి మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరని వినియోగదారులను బెదిరింపులకు గురి చేస్తున్న వైనం ఇకనైనా సంబంధిత అధికారులు ఫ్యామిలీ రెస్టారెంట్లపై, హోటళ్లపై, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై తగిన చర్యలు తీసుకొని సీజ్ చేయవలసిందిగా పలువురు వినియోగదారులు కోరుతున్నారు.



# వినాయకునికి కాట శ్రీనివాస్ గౌడ్ పూజలు

**పటాన్ చెరు,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరువు నియోజకవర్గ ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్ వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఆర్ఐ ఆనంద్ నగర్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు బీరంగూడ శివాలయం చౌరస్తా రోడ్, ఆర్ఆర్ హోమ్స్, రాయల్ హోమ్స్ కాలనీలలో వినాయక మండపాలను సందర్శించి విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ప్రెసిడెంట్ శశిధర్ రెడ్డి, కౌన్సిలర్ మున్నా, ట్రెజరర్ సుధాకర్, జనరల్ సెక్రెటరీలు రమేష్ యాదవ్, కుమ్మరి మహేష్, నాయకులు రవీందర్, ఈశ్వర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, విజయ్, భిక్షపతి, సతీష్, శ్రీనివాస్, మల్లేష్, లక్ష్మీకాంత్, సురేష్, క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# 'డబుల్' ఇండ్లలో స్థానికులకు మొండిచేయి!

- **మొత్తం స్థానికేతర ఓల్డ్ సిటీ వారికే పంచిన ప్రభుత్వం**
- **ఎంఐఎం మెప్పు కోసం బీఆర్ఎస్ చీఫ్ పాలిటిక్స్..**
- **ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని విపక్షాల ఫైర్**
- **స్థానికులకు 10 శాతం కూడా ఇస్తలేరని ఆందోళనలు**
- **వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మూల్యం తప్పదని హెచ్చరిక**
- **ఎక్కడికక్కడ కార్పొరేటర్లు, స్థానిక లీడర్ల అరెస్టులు**







**విశాల భారతి, సిటీ బ్యూరో:**
గ్రేటర్‌హైదరాబాద్ పరిధిలో డబుల్ ఇండ్ల పంపిణీ లో ప్రభుత్వం స్థానికులకు మొండి చేయి చూపింది. లోకల్‌వారికి నామ్‌కే వాస్తేగా ఇండ్లు కేటాయించి.. మొత్తం నాన్‌లోకల్ ఓల్డ్ సిటీ ముస్లింలకే ఇండ్లు పంచడంతో గురువారం గ్రేటర్ నియోజకవర్గాల్లోని ఆయా ప్రాంతాల స్థానికులు ఆందోళనకు దిగారు. 90 శాతం ఇండ్లను స్థానికులకు కాకుండా స్థానికేతరులకు ఎలా పంచుతున్నారని ప్రశ్నించారు. స్థానికంగా ఉన్న వారు పేదవారు కాదా? వారి పరిస్థితి ఏమిటని నిలదీశారు. దీనిపై ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్‌పార్టీ నేతలు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోకుండా బీఆర్ఎస్‌ప్రభుత్వం చీఫ్‌పాలిటిక్స్‌చేసిందని విమర్శించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో స్థానికులు ప్రతిపక్ష పార్టీల ప్రజాప్రతినిధులు లీడర్లతో కలిసి ఆందోళనకు దిగారు. ప్రతిపక్షాల కదలికలపై అప్రమత్తమైన ప్రభుత్వం ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయించింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్‌ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో ఓటు బ్యాంకు రాజకీయం చేస్తోందని, ఎంఐఎం మెప్పు కోసమే.. స్థానికులను కాదని ఓల్డ్ సిటీ ముస్లింలకు ఇండ్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ కుమూల్యం తప్పదని హెచ్చరించారు. ఆయా ప్రాంతాల్లో పలువురు బీజేపీ, కాంగ్రెస్‌నేతలను పోలీసులు అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

**కుంట్లూరులో..**

కుంట్లూరు పరిధిలోని హత్తిగూడ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో గురువారం ఉద్రిక్తత నెలకొంది. మంత్రి మహమూద్‌అలీ ఆధ్వర్యంలో స్థానికులకు కాకుండా ఓల్డ్ సిటీతో పాటు పక్క నియోజకవర్గాలకు చెందిన ముస్లింలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తున్నారని బాధితులతో కలిసి కాంగ్రెస్, బీజేపీ నేతలు ఆందోళనకు దిగారు. పెద్ద అంబర్‌పేట మున్సిపల్ కార్పొరేటర్లు, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో రోడ్డుపై ధర్నా చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో డబుల్ ఇండ్ల వద్దకు వెళ్లకుండా పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ ధర్నాలో పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు సుప్రసేనారెడ్డి , ఓరుగంటి సుజాత, జోరుక గీత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చామ విజయ శేఖర్ రెడ్డి, జోరుక శ్రీరాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి కొండల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**దుండిగల్‌లో..**

వాస్తవానికి దుండిగల్ పరిధిలో ఉన్న అసైన్డ్ భూముల్లో ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించింది. ఈ ఇండ్లను స్థానికులకు ఇవ్వకుండా.. వలస వచ్చిన వారికే ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం చూపింది. దీంతో కేటీఆర్ పర్యటనను అడ్డుకోవాలని దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రతి పక్ష నాయకులు నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ముందే గ్రహించిన మంత్రులు ముందస్తు అరెస్టులకు ఆదేశాలిచ్చారు. దీంతో వందల మంది పోలీసుల భద్రతా వలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సిగ్గుచేటని ప్రతిపక్ష నాయకులు విమర్శించారు.

**మహేశ్వరంలో..**

స్థానికులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని మహేశ్వరం నియోజకవర్గంలో బాధితులు ఆందోళనకు దిగారు. స్థానికులు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మన్సాన్పల్లిలో మనసానిపల్లి చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. మనసాన్పల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించిన సమయంలో స్థానిక ప్రజలతో కలిసి వివిధ పార్టీల నాయకులు ఆందోళనకు దిగారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి కేటాయిస్తున్నారని, ఎన్నో ఏళ్లుగా ఇక్కడ నివసించే స్థానికులు ఇవ్వడం లేదని ఆరోపించారు. వెంటనే డబుల్ బెడ్ రూమ్ లో స్థానికుల కేటాయించి పంపించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు వారిని ముందస్తు అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

# వర్గీకరణపై కేంద్రం మాట నిలబెట్టుకోవాలి

- **కుండ భానుచందర్, మారేపల్లి సుధాకర్**
- **మంద కృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం న్యాయమైనది**
- **కృష్ణ మాదిగ తప్పకుండా ఎస్సి వర్గీకరణ సాధించి తీరుతాడు**



**మేడ్చల్ ,విశాలభారతీ** : ప్రస్తుతం నడుస్తున్న పార్లమెంట్ సమావేశంలో ఎస్సి వర్గీకరణ బిల్లు, ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తలపెట్టిన, మాదిగ జర్నలిస్టుల, మరియు మేధావులతో నిర్వహించిన మహ ధర్నాకు, మద్దతు తెలపడానికి గుండ్లపొచంపల్లి మున్సిపల్ 5వ వార్డు యువనాయకులు కుండ భానుచందర్, మరియు మారేపల్లి సుధాకర్ ఢిల్లీ కి వెళ్ళినట్టు వారు తెలిపారు, అధికారంలోకి రాకముందు బిజెపి ప్రభుత్వం 100 రోజులో వర్గీకరణ చేస్తామని మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నరు, తొమ్మిదిన్నర సంవత్సరాలు గడుస్తున్న కాని వర్గీకరణ పై స్పష్టమైన మాట ఇవ్వకపోవడంతో మాదిగలు అంత బిజెపిని ద్రోహిగానే చూస్తున్నారని వారు మండిపడ్డారు, ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం నాన్చుడు ధోరణిని మానుకొని వర్గీకరణ బిల్లు పైన స్పష్టమైన మాట ఇచ్చి మాదిగలకు న్యాయం చేయాలని వారు కేంద్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కుండ భానుచందర్, మారేపల్లి సుధాకర్ పాల్గొన్నారు.





# సూపర్ స్టార్ రజినీకి అభివృద్ధి అర్థమైంది..

- కాంగ్రెస్, బీజేపి గజినీలకు అర్థమైత లేదు
- పేదలు ఆత్మగౌరవంతో బ్రతికేందుకు 'డబుల్' ఇండ్లు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు
- కొల్లూరులో రెండవ విడత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ



**పటాన్ చెరు,విశాలభారతి:** హైదరాబాద్ అభివృద్ధి గురించి సూపర్ స్టార్ రజినీకాంత్‌కు అర్థమైంది కానీ, మన దగ్గర ఉన్న గజినీలకు అర్థం కావడం లేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. గురువారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరులో రెండవ విడత డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి మంత్రి హరీష్‌రావు ప్రారంభించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 9 నియోజకవర్గాలకు చెందిన 4800 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ... హైదరాబాద్‌లో లక్షమందికి డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి పేదవాడికి పక్కా ఇండ్లు ఇస్తామని, పేదలు ఆత్మగౌరవంతో ఉండేలా చేస్తామని భరోసానిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇండ్లు కట్టడం అంటే అప్పుల్లో కూరుకుపోవడమే అన్నట్లుగా ఉండేదన్నారు. గోదావరి, కృష్ణా జలాలను తీసుకొచ్చి హైదరాబాద్‌లో తాగునీటి కొరతను సీఎం కేసీఆర్ తీర్చారని చెప్పారు. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఈ పని చేయలేకపోయాయని అన్నారు. పేదలందరికీ ఉచితంగా మంచినీటిని బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల కోసం సీఎం కేసీఆర్ చాలా పథకాలు తీసుకొచ్చారని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ కిట్లు ఇస్తే, ప్రతిపక్షాలు తిట్టిపోస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ధర్నాలు తప్ప ఏమీ జరగలేదని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలే ప్రచారం చేయాలని అన్నారు. ఎన్నికలు వస్తున్నాయంటే హామీలు, నినాదాలు చేస్తూ మీ దగ్గరికి వస్తుంటారని అన్నారు.

దొంగ డిక్లరేషన్ చేస్తూ ఓట్ల కోసం వస్తున్నారన్నారు. ఎన్ని డిక్లరేషన్‌లు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీకే ఓట్లు వేస్తామని సెల్ఫ్ డిక్లరేషన్ చేసుకున్నారని స్పష్టం చేశారు. కొల్లూరు టౌన్‌షిప్‌లో విద్య, వైద్యం, రవాణా సదుపాయం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఎవరికి ఏ బ్లాక్ లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చిందనేది కంప్యూటర్ ద్వారా కేటాయింపు జరుగుతుందని అన్నారు. 60 ఏళ్లలో కాంగ్రెస్, టీడీపీ చేయని పనులు 10 ఏళ్ళలో టీఆర్ఎస్ సర్కార్ చేసి చీల్చిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీ, దానం నాగేందర్, ప్రకాష్ గౌడ్, మాగంటి గోపీనాథ్, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కుమార్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ మల్లెపల్లి లలిత సోమిరెడ్డి, అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి పుష్ప నగేష్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బాలగౌని రాములు గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# కదం తొక్కిన అంగన్ వాడీలు

- సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మకు శవయాత్ర.
- బెదిరింపులకు భయపడేది లేదు.
- నిర్భంధాలతో మా పోరాటం ఆపలేరంటున్న అంగన్ వాడీలు.

**షాద్ నగర్,విశాలభారతి:** అంగన్ వాడీలు తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఆందోళన ఉధృతం చేశారు. గురువారం షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ మండల తహసీల్దార్ కార్యాలయం నుండి షాద్ నగర్ చౌరస్తా వరకు సిఐటియు, ఏఐటియూసి ఆధ్వర్యంలో అంగన్ వాడీలు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మకు శవయాత్రను నిర్వహించి చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని, నిర్బంధం విధిస్తే పోరాటం మరింత ఎగిసిపడుతుందని అన్నారు. అంగన్ వాడీ ఉద్యోగులకు సమస్యలు అనేకం ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలో అంగన్ వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకుపోయిన, నిరసన వ్యక్తం చేసిన, వినతి పత్రాలు అందజేసినప్పటికీ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. అందుకే సమ్మెకు పోవాల్సి వచ్చిందని అన్నారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని, గ్రాట్యూటి ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు పది లక్షలు, ఆయాలకు ఐదు లక్షలు ఇవ్వాలని, ప్రమాద బీమా 20 లక్షలు ఇవ్వాలని, పని భారం తగ్గించాలని, ప్రతి సెంటర్ కు రెండు లక్ష రూపాయలు కేటాయించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మె జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియూసి నాయకులు, అంగన్ వాడీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# 'సర్కార్ మొండి వైఖరి విడనాడాలి'

**తుర్కయంజాల్, విశాలభారతి:** అంగన్‌వాడీల విషయంలో బీఆర్ఎస్ సర్కార్ మొండి వైఖరి విడనాడాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజ్యలక్ష్మి, సీఐటీయూ నాయకులు బ్రహ్మయ్య, కిషన్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల పట్ల ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేస్తున్న సమ్మెను విచ్ఛిన్నం చేయడాన్ని ఖండించారు. గ్రామాల్లో గర్భిణీలకు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీల పాత్ర కీలకమని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను విచ్ఛిన్నం చేయడానికి పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి అంగన్‌వాడీ టీచర్లపై, సీఐటీయూ నాయకులపై తీవ్రమైన దాడి చేశారని మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జేఏసీ నాయకులతో చర్చలు జరిపి అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. శుక్ర, శనివారాల్లో ప్రాజెక్టు ఆఫీసుల ముందు జరిగే రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని అంగన్‌వాడీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బుగ్గరాములు, పోచమోని కృష్ణ, చందునాయక్, అంగన్‌వాడీ టీచర్లు బాలమణి, బేబీ, గీత, సంతోష, అండాలు, పద్మ, యాదమ్మ, ప్రేమలత, శోభ, విజయలక్ష్మి, వైదేవి, పద్మ, జ్యోతి, వరలక్ష్మి, జంగమ్మ, కళమ్మ, అరుణ, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**టాన్ చెరు,విశాలభారతి:** కొండా లక్ష్మణ్ బాపూజీ భావితరాలకు స్ఫూర్తి అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పటాన్ చెరు పట్టణంలోని బాపూజీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మూడు తరాలపాటు అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. జాతికి వారు చేసిన సేవలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమన్నత లక్ష్యంతో పటాన్ చెరులో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అదృష్టం తనకు దక్కిందన్నారు. బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగరి అశోక్, పద్మశాలి సంఘం చైర్మన్ రాజమల్లయ్య, అధ్యక్షులు రమేష్, రఘు రాములు, సోమ శ్రీను, పట్టణ నాయకులు, కార్యకర్తలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.






# పేదోడి బతుకు చిత్రాన్ని మార్చిన మహానేత సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- మంత్రి హరీష్ రావుతో కలిసి రెండో విడత లబ్ధిదారులకు 'డబుల్' ఇళ్ళ పంపిణి



**పటాన్ చెరు,విశాలభారతి :** నిరుపేదల బతుకు చిత్రాన్ని మార్చిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరులో ఏర్పాటు చేసిన రెండో విడత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పటాన్ చెరు, భారతీ నగర్, రామచంద్రాపురం డివిజన్ల నుండి రెండో విడతలో ఎంపికైన 500 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం బ్లాకులను కేటాయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఒక్క రూపాయి లంచం లేకుండా, పైసా అప్పు లేకుండా పూర్తి పారదర్శకతతో లక్షల రూపాయల విలువైన డబుల్ బెడ్ రూం ఇళ్లను అర్హులైన నిరుపేదలందరికీ ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. నిరుపేదలకి సొంతింటి కలను సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నాయకుల పాత్ర లేకుండా నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు.

పేదల సంక్షేమానికి పాతుపడుతామంటూ అమలు కానీ హామీలను ఇస్తున్న ప్రతిపక్ష బిజెపి, కాంగ్రెస్ పార్టీలు వాళ్లు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇలాంటి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎందుకు నిర్మించడం లేదని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని గుండెల నిండా ప్రేమతో నిండు మనసుతో ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ నియోజకవర్గాల శాసనసభ్యులు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మానవసంబంధాల ఔన్నత్యమే గురజాడ సాహిత్యం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మానవ సంబంధాలను సూటిగా,శక్తివంతంగా చెప్పడంలో గురజాడ అప్పారావు ఎంతో విజయవంతం అయ్యారని, దాని ద్వారా మానవ సంబంధాల ఔనత్యాన్ని సాహిత్యంలో ప్రతిఫలింపజేశారని హెచ్ సి యు వైస్ ఛాన్సలర్ ఆచార్య బిజె రావు వ్యాఖ్యానించారు. తెలుగు శాఖ, హెచ్ సి యు గురజాడ ఫౌండేషన్ అమెరికా వారి సంయుక్త నిర్వహణలో రెండు రోజుల పాటు జరిగే 'మహాకవి గురజాడ అప్పారావు జీవితం, రచనలు ' జాతీయ సదస్సు ప్రారంభ సభలో గురువారం నాడు హెచ్ సియు వైస్ ఛాన్సలర్ ఆచార్య బిజె రావు ముఖ్యఅతిథిగా పాల్గొని, గురజాడ కథామంజరి పుస్తకం, దార్ల వెంకటేశ్వరరావు నెమలికన్నులు గ్రంథాల్ని ఆవిష్కరించి, గురజాడ సాహిత్యంపై విశేషంగా కృషిచేసిన కీ.శే.వేదగిరి రాంబాబు,సతీమణి సంధ్యారాణిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురజాడ దేశమంటే కేవలం మట్టిమాత్రమేకాదనీ, దేశమంటే మనుషులు కూడా అనే దృష్టితో మానవత్వ పతాకాన్ని ఆవిష్కరించారని అన్నారు.సులభమైన మాటల్లో సూటిగా చెప్పడం గురజాడ అప్పారావు శైలి ప్రత్యేకత అని, పాఠశాలలో చదువుకున్నప్పుడే గురజాడ వారి దేశభక్తి గేయం గుండెల్లో సూటిగా దూసుకుపోయిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రారంభ సభకు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించి, మూడుతరాల వారు ఈ సదస్సులో పాల్గొంటున్నారని, యువతకు అధికప్రాధాన్యాన్నిస్తూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురజాడ వారి జీవితంలోని అనేక అంశాలపై మరింత స్పష్టత రావాల్సి ఉందని, ఆయన ప్రయోగించిన ప్రతి పదానికి ఎంతో నేపథ్యం ఉందని ఆచార్య ఏల్చూరి మురళీధరరావు అన్నారు. గురజాడ రచనలపై వాద వివాదాలు,విమర్శలు ఉన్నప్పటికీ,కులం,మత, ప్రాంతాలకు అతీతంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అతిథిగా పాల్గొన్న డీన్, స్కూల్ ఆఫ్ హ్యూమానిటిస్ ఆచార్య వి.కృష్ణ అన్నారు. విశిష్ట అతిథిగా అమెరికా నుండి పాల్గొన్న గురజాడ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రకాశిక త్రైమాసిక పత్రిక ప్రధాన సంపాదకులు మాట్లాడుతూ గురజాడ వారి జయంతులు, వర్ధంతులు జరుపుకోవడమే కాకుండా వారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని ఆయన ఉద్బోధించారు. తర్వాత జరిగిన రెండు సమావేశాల్లో ఆచార్య రెడ్డి శ్యామల, డా.కోయికోటేశ్వరరావు, డా.ఎన్. రజని, డా.ఎన్.మృదుల,డా.పి.నీరజ వివిధ అంశాలపై పత్రాలు సమర్పించారు. తొలిరోజు ముగింపు సమావేశానికి ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్షత వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా హెచ్ సియు ప్రొవైస్ ఛాన్సలర్ ఆచార్య ఆర్.ఎస్. సర్రాజు మాట్లాడుతూ గురజాడ విశ్వమానవ రావాలి అని అన్నారు. సమాపన ప్రసంగం చేసిన సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ అధ్యక్షులు ఆచార్య కె.సునీతారాణి మాట్లాడుతూ ప్రజల భాషల్లో విద్యాబోధన ఉండడం వల్ల అనేకప్రయోజనాలు ఉన్నాయని చెప్పారన్నారు. ఆంగ్లంలోని షేక్స్పియర్, జార్జి బెర్నార్డ్ షాహెన్రీ క్రిష్టన్ లాంటి వారి ప్రభావం కనిపిస్తుందన్నారు. సమాజంలోని రుగ్మతలను విశిష్ట అతిథిగా ఆచార్య అయినవోలు ఉషాదేవి పాల్గొన్నారు.ఈ సదస్సులో ఆచార్య ఎం.గోనానాయక్, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య డి.విజయలక్ష్మి, డా.భూక్యతిరుపతి, డా.బాణాల భుజంగరెడ్డి, డా.డి.విజయకుమారి, డా.శంకర్ అనంత, డా.సంగీతరావు, డా.రాగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నమ్మించి గొంతు కోసిన బీజేపీకి బుద్ధిచెబుదాం

- మాదిగల సత్తా ఏమిటో రుచి చూపిద్దాం.
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార సురేష్ మాదిగ.

**షాద్ నగర్,విశాలభారతి:**ఎస్ సి వర్గీకరణ విషయంలో నమ్మించి గొంతు కోసిన బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో బుద్ధిచెబుదామని, మాదిగల సత్తా ఏమిటో రుచి చూపిద్దామని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలను బిజెపి పార్టీ నమ్మించి గొంతు కోసిందని అన్నారు. ఎన్నికలకు ముందు ఎస్సి ఏబిసిడి వర్గీకరణ చేస్తామని పార్లమెంటు మొదటి సమావేశాల్లోని వర్గీకరణ బిల్లు పెడతామని చెప్పిన బిజెపి పెద్దలు ఇప్పటికీ బిల్లు పెట్టకుండా మోసం చేస్తున్నారని అన్నారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఇప్పటికైనా ఏబిసిడి వర్గీకరణ బిల్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దఫా జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో ఏబిసిడి వర్గీకరణ బిల్లు పెట్టకపోతే బిజెపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందని, ప్రతి నియోజకవర్గంలో మాదిగలు బిజెపికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. దళితులకు ఏబిసిడి వర్గీకరణ లేక ఎంతో నష్టపోతున్నారని ఎంతో కాలంగా ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఆందోళనలు చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దిగిరాకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. మాదిగలపై కేంద్ర ప్రభుత్వానికి, బిజెపి పార్టీకి చిత్తశుద్ధి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి పెంటనోళ్ల రవికుమార్, నాయకులు సిల్వేర్ చిన్న మల్లయ్య, గౌస్, ప్రసాద్, జి.శివ, ఎ.శివ, రోహిత్, నిఖిల్, చరణ్, జనార్ధన్, అభిషేక్, నవీన్, కిరణ్, రమేష్, దినేష్, రాఘవ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనుడి అనుమానాస్పద మృతి

**మృతుడు కొంగగూడకు చెందిన రవి నాయక్**

**షాద్ నగర్,విశాలభారతి:** అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన యువకుని మృతదేహం లభ్యమైన సంఘటన ఫరూక్ నగర్ మండలం కొంగగూడ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన వి.రవి నాయక్రామశివారులోని ఓ పొలంలో శవమై కనిపించాడని, రవినాయక్ ను హత్య చేసి అక్కడ పడేసి ఉంటారని తండావాసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతుడి శరీరంపై రక్తగాయాలు కనిపించినట్లు చెబుతున్నారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు పోలీస్ అధికారుల విచారణలో తేలాల్సి ఉంది.



# నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గానుగపాటి సూర్యనారాయణ శర్మ.**

**హైదరాబాద్,విశాల భారతి:** వినాయక నవరాత్రులను పురస్కరించుకుని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గానుగపాటి సూర్యనారాయణ శర్మ అన్నారు. ఈ మేరకు రాంనగర్ గుండు లో నెలకొల్పిన గణనాథునికి సూర్యనారాయణ శర్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసిమెలిసి వినాయక నవరాత్రులను సెలబ్రేషన్స్ ఘనంగా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం బాబు, మాధవ్, శ్యాంసుందర్ (చిట్టి), సాయి కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**బిఆర్ఎస్ పార్టీ నేతల హెచ్చరిక**

**బోడుప్పల్ ,విశాలభారతి:**బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి పై బిజెపి కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి. చేసినా అనుచిత వ్యాఖ్యలు పై ఆగ్రహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. కార్పొరేటర్లు గురువారం బోడుప్పల్ ఆర్ ఎన్ ఎస్ కాలనీలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు నాయకులు మాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డికి కార్పొరేటర్ కిరణ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకుని బేషరతుగా అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగ క్షమాపణలు చెప్పాలని. లేనిపక్షంలో కరీంనగర్ నుంచి ఎలా వచ్చావో అలా పంపించడానికి స్థానికులు సిద్ధంగా ఉన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి తన డివిజన్లో నిబంధనలను ఉల్లంఘించి 20 ఇల్లు కడుతూ ఎన్నడు లేని వాక్స్ బోర్డ్ సమస్యను సృష్టించి స్థానికులను భయపెట్టి తక్కువ ధరకు ప్లాట్లను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ. సీనియర్ నాయకులు కాటపల్లి రామచంద్రారెడ్డి. మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణి గౌడ్. కార్పొరేటర్ చీరాల నరసింహ. సీనియర్ నాయకులు జక్కల రాములు. దానగల్లు యాదగిరి. బొమ్మకు విశ్వనాథ్. మైసగల్ల మల్లేష్. బిఆర్ఎస్ యువ నాయకులు రాజు.ఉప్పరి విజయ్. పూల కండ్ల కీర్తన్ రెడ్డి. ధర్మానాయక్. తాల్కశత్రుజ్ఞ. చిన్నింగల సంతోష్. నర్సింగ్ నాయక్. శ్రీనివాస్ గుప్తా. వివిధ డివిజన్ల నాయకులు పాల్గొన్నారు





## రావలకోల్ లో భేటీ బచావో భేటి పడావో పై అవగాహన కార్యక్రమం

**మేడ్చల్,విశాలభారతి:**మేడ్చల్ మండలం రావల్ కోల్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసఉత్సవాలు లో భాగంగా భేటీ బచావో భేటి పడవో కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా మహిళా సాధికరతక బృందం అధ్వర్యంలో మహిళలకి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ మాట్లాడుతూ బాలికలను చదివిస్తే మహిళా సాధికరతక సాధ్యమవుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు, బాల కార్మికులు, గృహహింస చట్టం, పోక్సో యాక్ట్, చైల్డ్ లైన్, సఖి సెంటర్, భరోసా సెంటర్,అలాగే హెల్ప్ లైన్ నంబర్ 181,100,1098 పైన అవగాహన కల్పించారు. అలాగే మహిళా సాధికారత బృందం సభ్యులు అక్షరాభ్యాస కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మహిళా సాధికారత బృందం జిల్లా కో ఆర్డినేటర్ ప్రియాంక, సభ్యులు వాసవి, సవిత ఐసీడీఎస్ సూపర్ వైజర్ బాలమని , జడ్పిటిసి శైలజా, ఎంపీపీ రజిత ఎంపిడిఓ పద్మావతి వైస్ ఎంపీపీ వెంకటేష్ గ్రామ సర్పంచ్ అర్.మహేందర్ వార్డ్ మెంబర్లు, గ్రామ సెక్రెటరీ అపర్ణ, బిల్ కలెక్టర్ జీవన రెడ్డి, ఆశ వర్కర్స్ , అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.




## కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగించాలి

**టీఎన్జీవో నాయకుల పిలుపు**

**విశాల భారతి, హైదరాబాద్:** టీఎన్జీవో అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో గురువారం కేంద్ర సంఘం అధ్యక్షుడు ఎం. రాజేందర్, కార్యదర్శి మారం జగదీశ్వర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ముజీబ్, విక్రమ్ మెదక్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేందర్ శ్రీ రాజు , ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి వర్ధంతి సందర్భంగా ఆయన ఫొటోకు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ప్రత్యేక తెలంగాణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాన్ని ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజలందరూ ఆయన ఆశయాలను కొనసాగించాల్సిందిగా, బంగారు తెలంగాణ కోసం అందరు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కోశాధికారి బాలరాజ్, సహాధ్యక్షుడు కె. ఆర్ రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు కుర్రాడి శ్రీనివాస్ కేంద్ర సంఘ సభ్యుడు నజీర్ అహ్మద్ , మహిళా ఉద్యోగులు అరుణ జ్యోతి, తేజస్విని, నాయకులు సుధాకర్, ఇమ్రాన్ జమీర్ వెంకటేష్, మాజీ కార్యదర్శి శ్రీ జి ప్రభాకర్ ఏ పీ ఆర్వో మొహమ్మద్ వహీద్ ముస్తఫా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## సర్వవిఘ్నలు తొలగాలి

**గణనాధుని సేవలో రఘునాథ్ యాదవ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** గణనాథుని ఆశీస్సులు ఎల్లవేళ ల మందరిపై ఉండాలని సర్వవిఘ్నలు తొలగాలని శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ అన్నారు. గురువారం షేక్ పేట్ లోని ద్వారకా నగర్ హనుమాన్ టెంపుల్,హాఫిజ్ పేట్ లోని ప్రకాష్ నగర్,మియాపూర్ న్యూ కాలనీ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాలల్లో గణేషుడుకి ప్రత్యేక పూజలు చేశారు. ఆయా మండపల వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఉమకాంత్,ధరణీ,తలారి రాకేష్,సాయి కుమార్,విశాల్ సింగ్,భరత్ యాదవ్,కిరణ్ రెడ్డి,పవన్,చరణ్ రెడ్డి, మండపాల నిర్వాహకులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కవితక్క పోరాట స్ఫూర్తితో మహిళా బిల్లుకు ఆమోదం

**స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి**

**షాద్ నగర్,విశాలభారతి:** ఎమ్మెల్సీ కవిత పోరాట ఫలితంగానే పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని,మహిళల హక్కుల కోసం గళం వినిపించడంలో ఎమ్మెల్సీ కవిత ఎప్పుడూ ముందు ఉంటారని స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి అన్నారు.మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపి, పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ కవితను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

కవిత పోరాట స్ఫూర్తితో మహిళా బిల్లు ఆమోదంతో దేశవ్యాప్తంగా ఎంతో మంది మహిళలు ప్రజా ప్రతినిధులుగా మారానున్నారని ఆనందం వ్యక్తం చేసారు.మహిళా బిల్లు కేబినెట్‌లో ఆమోదం పొందడం దేశానికే గర్వకారణమని, ఈ బిల్లుతో మహిళలు కూడా రాజకీయ రంగంలో ముందుండి, దేశాభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషిస్తారని ఆమె అన్నారు.

## `మహిళా సాధికారత జన్మహక్కు`

**తుర్కయంజాల్, విశాలభారతి:**
మహిళా సాధికారత తమ జన్మహక్కని షైన్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ డా.పరమేశ్వరి అన్నారు. తుర్కయంజాల్‌లో నిఖిలాకుమారి ఏర్పాటు చేసిన సెటప్ బ్యూటీ పార్లర్‌ను పరమేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ షైన్ ఎన్జీవో ద్వారా నిర్వహిస్తోన్న హోమ్ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా నిఖిల శిక్షణ పొంది... సొంత బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేసుకున్నట్లు పరమేశ్వరి తెలిపారు. షైన్ ఎన్జీవో ద్వారా మహిళలకు స్కిల్ కోర్సులను అందిస్తున్నామన్నారు. అలా శిక్షణ పొందిన నిఖిల సొంతంగా బ్యూటీ పార్లర్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు.





## 'గణపయ్యకు వీడ్కోలు'

**తుర్కయంజాల్, విశాలభారతి:**
తుర్కయంజాల్‌లో వినాయక నిమజ్జనాలు జోరుగా కొనసాగుతున్నాయి. స్థానిక మాసాబ్‌చెరువులో గణపతులను నిమజ్జనం చేస్తున్నారు. మన్నెగూడ నీలం సంజీవరెడ్డి కాలనీలో పూజలందుకున్న గణనాథుడిని నిమజ్జనం చేశారు. చిన్నారుల ఆటపాటలతో గణేషుడిని ఊరేగించి, నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. గొరిగె శేఖర్, గణేశ్, నాగార్జున్, గొరిగె రమేష్, మహేశ్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.





# ప్రతాప సింగారం లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ ప్రారంభం

**1100 లబ్ది దారులకు ఇళ్ళను కేటాయించిన డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్.**



**మేడ్చల్ ,విశాలభారతి:** మేడ్చల్ జిల్లా ప్రతాప సింగారంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ల సముదాయం లో 1100 మంది లబ్దిదారులకు ఇళ్ళ మంజూరు ప్రక్రియలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎల్ బీ నగర్, అంబర్ పెట్ నియోజకవర్గాలకు చెందిన వెయ్యి మందికి, స్థానిక కోటాలో వంద మందికి ఇళ్ళ ను ఎంపిక చేసే ప్రక్రియను అధికారులు చేపట్టారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ తో పాటు అంబర్ పెట్ ఎం ఎల్ ఏ కాలేరు వెంకటేష్, అధికారులు, నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలకు ఆసరాగా నిలిచేలా ప్రభుత్వం ఏర్పాట్లు జరిపిందని, ముఖ్యమంత్రి కెసిఆర్ మూడో సారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. పక్కా ఇళ్ళను కలిగి ఉండడం పేదల పాలిట కలగా మారిన నేపధ్యంలో తెలంగాణా ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పొందడం లబ్దిదారులకు ఆనందాన్ని కలిగిస్తోందని అన్నారు. పేదల ఆనందమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఇదిలా ఉండగా డబుల్ బెడ్ రూమ్ లను పొందిన లబ్దిదారులు సభా వేదిక ద్వారా ఆనందం వ్యక్తం చేసి, తమ కృతజ్ఞతలు తెలిపారు.



# సమాజ సేవ ప్రతి ఒక్కరి బాధ్యత

**రఘు నాథ్ ఫౌండేషన్ యూత్ కెన్ లీడ్ చైర్మన్ సాయిరాం యాదవ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** సమాజ సేవను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకుని పనిచేయాలని రఘు నాథ్ ఫౌండేషన్,యూత్ కెన్ లీడ్ చైర్మన్ సాయిరాం యాదవ్ అన్నారు. మన ఎదుగుదలలో కీలక పాత్ర పోషించిన సమాజానికి తిరిగి సేవ చేయాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని సూచించారు. తద్వారా సమాజంలోని పేద విద్యార్థులకు,ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.సాయిరాం యాదవ్ గురువారం ఉదయం సిద్ధిఖ్ నగర్ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలు మరింత మందికి చేరాలన్నారు. ప్రధానంగా విద్య, ఆరోగ్యం రంగాల్లో శిక్షణ, ఉపాధి కార్యక్రమాలను అమలు చేయడం తనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు భరత్ యాదవ్, రాజేష్ యాదవ్, లక్ష్మి భాయ్,గాల్ రెడ్డి, బాల్ రెడ్డి, మాజీ దేవాలయ చైర్మన్ రాంచందర్, రవి, పవన్ తదితరులు ఉన్నారు.



# గణనాథుడి సేవలో బాలింగ్ గౌతమ్ గౌడ్

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గురువారం ఓల్డ్ హఫీజ్ పెట్ డివిజన్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో ఓల్డ్ హాఫిజ్ పెట్ కుమ్మరి బాస్తి,ప్రకాష్ నగర్ ఎల్లమ్మ బస్తీ, వద్ద ఏర్పాటుచేసిన లంబోదరులను సందర్శించి బాలిన్ గౌతమ్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,జనార్ధన్ ముదిరాజ్,పర్మేశ్,మల్లేష్ గౌడ్, రమేష్ గౌడ్,పవన్ పాల్గొన్నారు.



# ప్రతి కాలనీ,బస్తీల్లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తా

- **డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా**
- **కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** ప్రతి కాలనీ బస్తీలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలో ఇందిరానగర్, చిన్న అంజయ్య నగర్ లో డ్రైనేజీ,సీసీ రోడ్లను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన డ్రైనేజీ పనులు ప్రారంభించి పూర్తి చేసి వెంటనే సీసీ రోడ్డు పనులు పూర్తయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.డ్రైనేజీ,సీసీ రోడ్డు పనులు చేపట్టే సమయంలో రోడ్డుకు సరిపడా క్యూరింగ్ చేయించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు ఫోన్ లో మాట్లాడి ఆదేశించారు.ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలపై కార్పొరేటర్ కి విన్నపించగా దానికి సానుకూలంగా స్పందించి ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదారీగా పనిచేస్తున్నట్లు తెలిపారు.డివిజన్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ నయీమ్,యూసుఫ్ పాషా,షౌకత్,సద్దాం,గోపాల్ యాదవ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,అబ్దుల్ సత్తర్, ముకేశ్,ముక్సిద్,రాజన్,ఆశిష్, పంతోల్,ప్రవీణ్,చారీ,అరుణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ప్రతిభను వెలికితీసేవి ఆటల పోటీలు

**బీసీ గురుకుల పాఠశాలలో జిల్లా స్థాయిల్లో క్రీడ పోటీలు ప్రారంభం**

**శామీర్ పేట్, విశాలభారతి:** మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో వెనుకబడిన తరగతుల బాలుర పాఠశాల నంపల్లి, జూబ్లీహిల్స్, తుర్కపల్లి లో హైదరాబాద్ జిల్లా స్థాయి క్రీడల పోటీలు ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బీసీ గురుకుల సొసైటీ డిప్యూటీ సెక్రటరీ ఇందిరా మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని గెలిచినప్పుడు గర్వపడకుండా ఓడినప్పుడు కృంగిపోకుండా వాటిలోని స్ఫూర్తిని గ్రహించాలని తెలిపారు. క్రీడలు విద్యార్థి దశలో ముఖ్య భాగమని విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండటానికి క్రీడలు దోహదపడతాయంటూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారి భావి భారత భవిష్యత్తును వారే తీర్చిదిద్దుకునేందుకు కూడా ఈ క్రీడలు దోహదపడతాయి ఈ క్రీడలు మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కూకట్ పల్లి మరియు కుత్బుల్లాపూర్, శామీర్ పేట్ , ప్రధానోపాధ్యాయులు మరియు సునీత మరియు ఉపాధ్యాయుల బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు బృందం, తదితరులు పాల్గొన్నారు.




# 'విద్యార్థి సమస్యల పరిష్కారానికి కృషి'

**తుర్కయంజాల్, విశాలభారతి:**రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగం, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శంకర్, సహాయ కార్యదర్శి గుండె శివకుమార్ అన్నారు. ఎస్ఎఫ్ఐ అబ్దుల్లాపూర్మెట్ మండల నూతన కమిటీని 13మంది ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా షేక్ షావలి, వంశీ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా సాయి, ప్రణయ్, మోహన్, సహాయ కార్యదర్శులుగా మహేశ్, చంటి, అభిజిత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్లపై ఒక రోజు నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు.





# ఎస్సీ వర్గీకణ చేసి తీరాల్సిందే - ఎమ్మార్పీఎస్

**రహదారి దిగ్బంధంలో ఎమ్మార్పీఎస్ నాయకులు**

**చిట్యాల,విశాలభారతి:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో చిట్యాల రైల్వే స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి దిగ్బంధన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా రాస్తారోకో చేస్తున్న నాయకులను చిట్యాల పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం ఎస్ పి నకిరేకల్ నియోజకవర్గ పర్యవేక్షకులు కొమిరె స్వామి మరియు నియోజవర్గ ఇంచార్జ్ మేడి శంకర్ లు మాట్లాడుతూ మాదిగల న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం శాంతియుత పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులను అరెస్ట్ చేయడం అన్యాయమని, వర్గీకరణకు తమ పార్టీ కట్టుబడి ఉందని చెప్పుకునే ముఖ్యమంత్రి కెసిఆర్ ఎమ్మార్పీఎస్ నాయకులను అరెస్టు ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఎస్సీల ఉమ్మడి రిజర్వేషన్ ల దోపిడీ విధానానికి స్వస్తి పలికి ఎస్సి ఉప కులాల అందరికీ న్యాయం జరిగేలా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 29 సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమం పతాక స్థాయిలో కొనసాగుతున్నప్పటికీ పాలక,ప్రతిపక్ష పార్టీలు ఎప్పటికప్పుడు బూటకపు హామీలతో మాదిగలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 2014 ఎన్నికల సందర్భంగా బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణకు చట్టం చేస్తామని హామీ ఇచ్చి మాదిగల ఓట్లతో కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత బిజెపి 9 సంవత్సరాలు గడిచిన వర్గీకరణ చేయకుండా తన మోసపూరిత వైఖరిని ప్రదర్శిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్ పి నాయకులు ఎర్రసాని గోపాల్, పాల కృష్ణ, నోముల పురుషోత్తం, అంబాల ప్రవీణ్ కుమార్, ఉస్కిల్ల రవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ఫిల్టర్లపై చర్యలు తీసుకోండి



**షాద్ నగర్,విశాలభారతి:** కేశంపేట మండల పరిధిలోని చౌలపల్లి గ్రామంలో గత కొన్ని రోజుల నుండి కృతిమ ఇసుక ఫిల్టర్లు నిర్వహిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ గూడ వీరేష్ తహసిల్దార్ అజంఅలీ కి ఫిర్యాదు చేశారు. గురువారం గ్రామస్తులతో కలిసి ఆయన తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కొందరు గత కొన్ని రోజుల నుండి వాగు ద్వారా మట్టిని తరలించి కృతిమ ఇసుకను తయారుచేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. వాగులో నుండి మట్టిని తరలిస్తుండడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని అదేవిధంగా ఆ ప్రాంతం కోతకు గురవుతుందని ఆయన ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎండి ఖాజ, గడిగే శ్రీను, మహమ్మద్, శ్రీశైలం, జైపాల్, రమేష్, రాఘవేందర్ పాల్గొన్నారు.



# విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి

**బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని అజయ్ నగర్,ప్రేమ్ నగర్, సిద్దిక్ నగర్,ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో నిర్వాహకుల ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఆయనకు ఘనంగా సన్మానించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా వినాయక చవితి పండుగ పెద్ద ఎత్తున జరుపుకోవడం సంతోషకరమని,అందరికీ ఆ వినాయక ఆశీస్సులు ఉండాలని,ఒక్కరూ సుఖ సంతోషాలతో గడపాలని కోరారు.ఈ కార్యక్రమములో తెప్ప బాలరాజు ముదిరాజ్, కాకర్ల అరుణ,అంజద్ అమ్ము, దిలీప్,రాకేష్,లడ్డు,రాహుల్, సునీల్, స్థానిక నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# కులవృత్తుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది

- **మంత్రి మల్లారెడ్డిని కలిసిన రజకులు దోబీఘాట్ నిర్మాణానికి కృషి చేయాలని వినతిపత్రం అందజేత.**
- **దోబీఘాట్ కోసం స్థలం కేటాయించి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి మల్లారెడ్డి.**

**మేడ్చల్,విశాలభారతి:** కులవృత్తుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చమకూర మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి చెందిన రజకులు మంత్రి మల్లారెడ్డిని కలిసి దోబీఘాట్ కోసం స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి మల్లారెడ్డి అధికారులతో మాట్లాడి దోబీఘాట్ కోసం స్థలాన్ని కేటాయించి నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలకు చేయుతను అందించేందుకు అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. రజకులకు, నాయీబ్రాహ్మణులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, బిసి బంధు పథకం ద్వారా వారి వ్యాపార అభివృద్ధికి ఆర్థిక చేయూత అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు దొడ్ల మల్లికార్జున్, అమరం జైపాల్ రెడ్డి,అమరం హేమంత్ రెడ్డి, భేరి బాలరాజు, చింత పెంటయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శివలింగల సురేందర్ గౌడ్, రజక సంఘం నాయకులు మలిగే అశోక్, మలిగే నాగేష్, మలిగే శ్రీకాంత్, బాబుగారి శంకర్,మలిగే శివమణి తదితరులు పాల్గొన్నారు.



# శిల్పారామంలో బీహార్ హస్తకళ మేళ

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాదాపూర్ లోని శిల్పారామంలో గురువారం మూడవరోజు బీహార్ కనెక్ట్ చేనేత హస్తకళా మేళ కొనసాగించారు.ఈ సందర్భంగా సునీతా దివాకరుని,స్వాతి పెండ్కర్, ప్రణీత,సాయి లక్ష్మి,లాస్య కళాకారుల కూచిపూడి నృత్య ప్రదర్శన వీక్షకులను ఎంతగానో అలరించింది.అందులో భాగంగా గణేష్ కౌతం, తరంగం,బృందావన నిలయేహ్,జావళి,దరువు, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.



# అభాగ్యులకు ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్

**శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**జూబ్లీహిల్స్,విశాలభారతి:** అభాగ్యులకు ఆపన హస్తం సీఎం రిలీఫ్ ఫండ్ అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ లోని బద్దం బాల్ రెడ్డి నగర్ కు చెందిన అమనగంటి ఉదయ్ కిరణ్ కు రూ.లక్ష 6 వేలు సియం రిలీఫ్ ఫండ్ ను చెక్కు రూపేనా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు అభాగ్యులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆర్థిక చేయూతని అందిస్తుందని ఆపదలో ఉన్న వారికి కొండంత భరోసాన్ని కలిగిస్తుంది అన్నారు. కార్యక్రమంలో గుత్తా అమిత్ రెడ్డి,ఖైరతాబాద్ నియోజకవర్గ యువ నాయకులు గందె అరుణ్ కుమార్,దండుగుల శేఖర్,శ్యామల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.**

**షాద్ నగర్, విశాలభారతి:** పేదల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని షాద్ నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 46 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలు జరుగుతాయని, ప్రజలంతా సీఎం కేసీఆర్ కు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, ఎంపీపీ ప్రియాంకశివశంకర్ గౌడ్, సర్పంచ్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
08
శుక్రవారం,
22 సెప్టెంబర్ 2023
హైదరాబాద్



# అభివృద్ధి ధ్యేయంగా పనులు చేపడుతున్నాము

**మంత్రి మల్లారెడ్డి**

**మున్సిపల్ లోని 13వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి మల్లారెడ్డి**

**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 13 వ వార్డులో రూపాయలు 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న"సిసి రోడ్డు పనులు మరియు అంతర్గత మురికి కాలువ పనులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి స్థానిక కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సిఎం కేసిఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రతి పల్లె, పట్టణం అభివృద్ధి చెందుతున్నాయని కొనియాడారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కుల, వర్గ, వర్ణ బేధాలు లేకుండా అంధరికి అందుతున్నాయని అన్నారు. మేడ్చల్ పట్టణ ప్రగతికి కృషి చేస్తున్న మేడ్చల్ మున్సిపల్ కౌన్సిల్ ను మంత్రి అభినందించారు. మర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి , చైర్ పర్సన్ దీపికా నర్సింహ రెడ్డి సహకారంతో 13 వ వార్డును అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు. వార్డులో నూతన సీసీ, బీటి రోడ్లు, అంతర్గత మురుగు కాలువల, నిర్మాణాలతో దీర్ఘకాలికంగా ప్రజాల ఇబ్బందులను తొలగించామని అన్నారు. వార్డులో ఏమైనా సమస్యలుంటే తనకు తెలియజేస్తే మంత్రి మల్లారెడ్డి, చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి ధృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి ప్రకాష్, మున్సిపల్ వైస్ చైర్మెన్ చీర్ల రమేశ్, కౌన్సిలర్లు తుడుం గణేశ్, పెంజర్ల నరసింహా స్వామి, కౌడే మహేశ్ , కొ ఆప్షన్ మెంబర్ నవీన్ రెడ్డి, నాయకులు భాస్కర్ యాదవ్ , దుబ్బ రామస్వామి , మోహన్ రెడ్డి, స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# గడ్డపోతారం కాంగ్రెస్ నాయకులను పరామర్శించిన కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు,విశాలభారతి:** జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షుడు చంద్రయ్య, రాంచందర్ పక్షవాతంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ధైర్యం కోల్పోవద్దని, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన బాలు అనే యువకుడికి ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ అవ్వడంతో ఆయన నివాసానికి వెళ్ళి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ, ఎంపీటీసీ జనాభాయి, అసెంబ్లీ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ మహేష్, జిన్నారం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరేందర్, నాయకులు లక్ష్మణ్, కరుణాకర్, అర్జున్, రాజు, సాయి, శ్రీనివాస్, రాములు, రమణ, క్రిష్ణమోహన్, సత్తయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

- **మియాపూర్ కమ్మ సంఘం, సాఫ్ట్వేర్ ఉద్యోగుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**
- **ఆందోళనకు మద్దతు తెలిపిన బిజెపి నేత మొవ్వా సత్యనారాయణ**




**శేరిలింగంపల్లి,విశాలభారతి:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు అప్రజాస్వామ్యమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మొవ్వా సత్యనారాయణ అన్నారు. గురువారం మియాపూర్ కమ్మ సంఘం సాఫ్ట్వేర్ ఉద్యోగుల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీలో ఏపీ ప్రభుత్వానికి నీ వ్యతిరేకంగా పెద్దపెద్ద నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు.వారికి సంఘీభావంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముువ్వ సత్యనారాయణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయంగా ఎదుర్కోలేక కక్ష పూరితమైన, కుట్రలో భాగమేనని దుయ్యబట్టారు. ఎవరని కుట్రలు పన్నిన చంద్రబాబు నాయుడుని రాజకీయంగా ఎదుర్కోలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కట్ట వెంకటేష్ గౌడ్, దోనేపూడి శివరామకృష్ణ ప్రసాద్,వెంకటేశ్వర్లు,రాంచరణ్ పరమేశ్,లీల ప్రసాద్, ప్రేమ్చంద్,సుబ్బారావు, కోటేశ్వరరావు,సాంబయ్య,గిరి, అశోక్,రాజేష్,ఉదయ్,సురేష్, శైల శ్రీ,రమాదేవి,రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక తెలంగాణ నెరవేరలే...

- **రాష్ట్రమంతటా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలు పెట్టాలి.**
- **గల్ఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రవాస భారతీయుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రుద్ర శంకర్.**

**హైదరాబాద్,విశాల భారతి:** మూడు తరాల తెలంగాణ ఉద్యమ యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ కలలుగన్న సామాజిక తెలంగాణ నెరవేరలేదని గల్ఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రవాస భారతీయుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రుద్ర శంకర్ అన్నారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించాలని అప్పుడే పుట్టిన టిఆర్ఎస్ మొగ్గకు నీళ్లు పోసినా గొప్ప వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ స్వప్నం కోసం పోరాడిన కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను రాష్ట్రమంతా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ట్యాంక్ బండ్ జలదృశ్యం వద్ద కొండ లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణ మోహన్ రావు, దాసు సురేష్, పాశం యాదగిరి తో పాటు రుద్ర శంకర్ హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రుద్ర శంకర్ మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సామాజిక తెలంగాణ రావాలన్న.. సంబంధ వర్గాల న్యాయం జరగాలన్న... బీసీ ముఖ్యమంత్రి చేయాలంటే బహుజనుల రాజ్యాధికారం వచ్చినప్పుడే సాధ్యమైతుందన్నారు. అందుకు కొండ లక్ష్మణ్ చూపిన మార్గంలో ప్రయాణించి ఆయన కలలుగన్న బహుజన రాజ్యం తీసుకురావాలని సూచించారు. అలానే జలదృశ్యం వద్ద ఏర్పాటుచేసిన అమరవీరుల దీపం పాంగ్రణం, మంచిర్యాల జిల్లాకు కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.




# రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల పట్ల నిర్లక్ష్య వైఖరి

**స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ..**

**ముషీరాబాద్,విశాల భారతి:** పెన్షనర్ల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ మండిపడింది. ఈ మేరకు గురువారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అసోసియేషన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గద్దర్, జహీర్ ఆలీ ఖాన్, లక్ష్మారెడ్డి లకు ఘనంగా నివాళులర్పించింది. అనంతరం అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ రాజేంద్ర బాబు, ఎంవి నర్సింగ్ రావు మాట్లాడుతూ ప్రతినెల మొదటి తారీకు పెన్షన్ బ్యాంకు ఖాతాల జమ అయ్యేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్లో ఉన్న కరువు భత్యం వాయిదాలను వెంటనే విడుదల చేయాలని, వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసి మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కుబేర్ లో ఉన్న అన్ని బిల్లులను తక్షణమే పరిష్కరించాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి.. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు నారాయణ రావు, వీరస్వామి, నరసయ్య, దేశ్ పాండే, జయశ్రీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో ఈనెల 24న 'సిల్వర్ ఓక్స్ స్ట్రీట్ స్టోర్' నిర్వహణ

- **నిరుపేదలకు సాయపడటమే లక్ష్యం**
- **ఈ ఉదారత సేవలో ఎవరైనా భాగం కావచ్చు**
- **ఉపయోగించని వస్తువులు స్టోర్ కి ఇవ్వండి**
- **ఈ స్టోర్ పై నిరుపేదలకు అవగాహన కల్పించండి**

**పటాన్ చెరువిశాలభారతి:** వినూత్న బోధన, స్వదేశీ పరిశోధన నేతృత్వంలోని పాఠ్యాంశాలతో 22 ఏళ్లుగా నడుస్తున్న సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో బీరంగూడలోని స్కూల్ ఆవరణలో 'సిల్వర్ ఓక్స్ స్ట్రీట్ స్టోర్' అనే ప్రత్యేకమైన ఛారిటబుల్ పాప్ అప్ ఈవెంట్ నిర్వహిస్తోంది. ఈ ప్రత్యేకమైన ఉదారత కార్యక్రమం ఆదివారం ఉదయం 9:00 నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు ఉంటుంది. సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్ విద్యార్థులు వారి ఇంటి దగ్గర నుంచి బంధువులు, స్నేహితుల దగ్గర నుంచి ఉపయోగించని, అనవసరమైన వస్తువులు, పుస్తకాలు, బొమ్మలు, మంచిగా ఉండే పాత బట్టలు, ఇతర ఉపయోగకరమైన వస్తువులను సేకరించి ఈ స్టోర్ లో పెడతారు. నిరుపేదలు ఎవరైనా సరే బీరంగూడలోని సిల్వర్ ఓక్స్ ఇంటర్నేషనల్ స్కూల్స్ కు విచ్చేసి తమకు అవసరమైన వస్తువులను తీసుకెళ్లవచ్చు. ఆసక్తి గల వారు ఎవరైనా ఈ ఉదాత్తమైన సేవలో భాగం కావచ్చు. సిల్వర్ ఓక్స్ స్ట్రీట్ స్టోర్కు ఇతరులు ఉపయోగించడానికి, మంచి స్థితిలో ఉన్న వస్తువులను అందజేసి ఈ సేవలో భాగస్వామ్యం కావచ్చు. 'సిల్వర్ ఓక్స్ స్ట్రీట్ స్టోర్' సేవా కార్యక్రమంపై అవగాహన కల్పించవచ్చు. తద్వారా అనేక మంది ఈ స్టోర్ కి వచ్చి తమకు కావాల్సిన వస్తువులు పొందగలరు. ప్రాథమిక అవసరాలను కొనుగోలు చేయలేని వారి జీవితాల్లో ఆనందం తీసుకురావడానికి ఈ విధంగా మిషన్లో చేరవచ్చు. సమాచారం కోసం https://www.silveroaks.co.in/ మరింత సమాచారం కోసం దయచేసి సంప్రదించండి: 9959154371/ 9963980259